నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
7 ఆగస్టు 2024
పేజీలు 8

**క్లాడియా షీన్‌బామ్**

మెక్సికోలో జూన్ 2న జరిగిన ఎన్నికల్లో అధికార మోరెనా వామపక్ష కూటమి అభ్యర్థి క్లాడియా షీన్‌బామ్ విజయం సాధించారు. దీంతో మెక్సికోకు మొదటి మహిళ అధ్యక్షురాలిగా క్లాడియా షీన్‌బామ్ ఎన్నికై రికార్డు సృష్టించారు. దాదాపు 200 ఏండ్ల చరిత్రలో ఆ దేశానికి తొలిసారి ఓ మహిళ అధ్యక్షురాలిగా వ్యవహరించనున్నారు. అక్టోబర్ 1న ఆమె దేశాధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ప్లానింగ్ ఉంటే.. పీవో ఉద్యోగం పక్కా!

## ఐబీపీఎస్ పీవో ప్రిపరేషన్ ప్లాన్

**ఐబీపీఎస్ ద్వారా మరో నోటిఫికేషన్ వెలువడింది. ఈసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 4455 పీవో/ఎంటీ (ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రైనీ)ల రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో ఇది మూడోది. ఇదివరకే ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ క్లర్క్ రిక్రూట్‌మెంట్ ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే.**



- పీవోల ఎంపిక మూడు దశల్లో ఉంటుంది. అవి.. 1) ప్రిలిమ్స్ 2) మెయిన్ 3) ఇంటర్వ్యూ
- ప్రిలిమ్స్, మెయిన్‌లో ఒకేరకమైన సబ్జెక్టులు ఉంటాయి. ప్రిలిమ్స్‌లో 3 సబ్జెక్టులు, మెయిన్‌లో 5 సబ్జెక్టులు ఉండటం వల్ల రెండు దశలకు ఉమ్మడిగా ప్రిపరేషన్ కొనసాగించవచ్చు. ప్రాథమిక పరీక్షలో ప్రశ్నల సరళి కొద్దిగా స్థాయి తక్కువగా ఉండి, గుణకాలపై ఆధారపడి ఉంటుంది. మెయిన్‌లో హెచ్చు స్థాయి ప్రశ్నలు ఉంటాయి. కాబట్టి బేసిక్స్ నుంచి స్టాండర్డ్ స్థాయి వరకు ఉన్న అన్ని మోడళ్లు సాధన చేయాలి. సబ్జెక్టుల వారీగా ప్రిపరేషన్ ఎలా ఉండాలో తెలుసుకుందాం.

1) **అర్థమెటిక్స్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్**

- ఈ సెక్షన్‌లో వివిధ మ్యాథ్స్ టాపిక్స్‌తో పాటు అర్థమెటిక్, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ వంటి అంశాలు కూడా ఉంటాయి.
- ప్రిలిమ్స్ కోసం సింప్లిఫికేషన్ అండ్ అప్రాక్సిమేషన్, నంబర్ సిరీస్, అసమానతలు, అంకగణితం, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ (డీఐ), డేటా సఫిషియన్సీ వంటి అంశాలు తప్పకుండా సాధన చేయాలి. 35 ప్రశ్నలకు 15 ప్రశ్నలు గణిత లెక్కలపై ఆధారపడి ఉంటాయి. 15 ప్రశ్నల వరకు డీఐ నుంచి 5 ప్రశ్నల వరకు అర్థమెటిక్స్ నుంచి వస్తాయి.
- పై అంశాలపై పట్టు సాధించాలంటే షార్ట్‌కట్ మెథడ్స్‌ను బాగా ప్రాక్టీస్ చేయాలి. ఇందుకు బోడ్‌మాస్ పద్ధతులతో పాటు స్క్వేర్‌లు, క్యూబ్‌లు, వర్గమూలాలు, క్యూబిక్ రూట్‌లు, సూచికలు రోజూ ప్రాక్టీస్ చేయాలి.
- సంఖ్యా శ్రేణి కోసం మిస్సింగ్ సిరీస్, తప్పు సిరీస్ వంటి వివిధ రకాల నంబర్ సిరీస్‌లపై ఫోకస్ చేయాలి. శాతాలు, నిష్పత్తి, సంఖ్యా వ్యవస్థ, ఎల్‌సీఎం-హెచ్‌సీఎఫ్, వయస్సు, భాగస్వామ్యం, మిశ్రమం-అలిగేషన్, వడ్డీ, సమయం-పని, వేతనాలు, లాభ-నష్టాలు, వేగం-సమయం-దూరం, రైలు, మెన్సురేషన్స్ వంటి వాటిపై దృష్టి పెట్టి బాగా ప్రాక్టీస్ చేయాలి.
- మెయిన్‌లో డేటా ఇంటర్‌ప్రిటేషన్స్, విశ్లేషణ విభాగం కింద వివిధ డీఐ రకాలను కవర్ చేయాలి. అవి పై చార్టు, లైన్ గ్రాఫ్, బార్‌గ్రాఫ్, టేబుల్స్, క్యాస్‌లెట్‌తో పాటు రాడార్, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్‌లో త్రిభుజం, పెంటగోనల్, షట్కోణం మొదలైన టాపిక్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టాలి. సాధారణ అర్థమెటిక్స్ నుంచి, ప్యూర్ మ్యాథ్స్ నుంచి కనిష్ఠంగా అంశాలు వస్తాయి.
- డేటా సముద్దిలో భాగంగా స్టేట్‌మెంట్ ఆధారిత డేటా సఫిషియన్సీ ప్రశ్నలు ఉంటాయి.
- ఐబీపీఎస్ పీవోలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ కీలకపాత్ర పోషిస్తుంది. దీనిలో మంచి మార్కులు సాధించాలంటే రోజూ క్రమం తప్పకుండా ముఖ్యమైన అంశాలను ప్రాక్టీస్ చేయాలి. షార్ట్‌కట్ మెథడ్స్‌పై మెళకువలు సాధించాలి.

2) **రీజనింగ్ ఎబిలిటీ**

- ఐబీపీఎస్ పీవో లేదా తత్సమాన పరీక్షల్లో రీజనింగ్ విభాగం కాస్త కష్టతరంగా ఉంటుంది. ప్రశ్నల స్థాయి హై లెవల్ ప్రాబ్లమ్, స్టేట్‌మెంట్ ఆధారిత రీజనింగ్ అధికంగా ఉంటుంది. ఈ విభాగం ద్వారా అభ్యర్థి తార్కిక, విశ్లేషణాత్మక ఆలోచనా నైపుణ్యాలను అంచనా వేస్తారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానం చేసే వారికి ఎక్కువ మార్కులు వచ్చే వీలుంటుంది. కాబట్టి ఈ విభాగాన్ని కూడా రోజూ సాధన చేయాలి.
- ఈ విభాగం నుంచి వృత్తాలు, చతురస్రాలు, సరళ నిర్మాణాల్లో వ్యక్తులను అమర్చడం, సీటింగ్ అరెంజ్‌మెంట్స్, పజిల్స్‌లో రకాలు, అసమానతలు, సిలాజిసం, ఇన్‌పుట్-అవుట్‌పుట్, రక్తసంబంధాలు, కోడింగ్-డీకోడింగ్, ర్యాంకింగ్, ఆల్ఫాన్యూమరికల్ సిరీస్, దూరం-దిశ, గడియారం, క్యాలెండర్, మిర్రర్-వాటర్ ఇమేజెస్ వంటివి బేసిక్స్ నుంచి హెచ్చు స్థాయి రకాలను బాగా ఔపోసన పట్టాలి.
- ప్రిలిమ్స్, మెయిన్‌లలో 60 శాతం కామన్ సిలబస్ ఉంటుంది. మెయిన్‌లో స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నలు, పజిల్స్, సీటింగ్ అరెంజ్‌మెంట్స్‌లో క్యాటగిరీలు, పోలికలు, హోదాలు, రోజులు, నెలలు, సంవత్సరాలు, అంతస్తులు, ఫ్లాట్‌ల ఆధారంగా పరిష్కరించగలాలి.
- బ్యాంక్ పరీక్షల్లో రీజనింగ్ ఎబిలిటీ స్కోరింగ్ సెక్షన్. పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ కొనసాగిస్తే ఈ విభాగంపై కమాండ్ వస్తుంది.

3) **కంప్యూటర్ ఆప్టిట్యూడ్**

- కంప్యూటర్స్‌పై బేసిక్ పరిజ్ఞానంతో పాటు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, లాంగ్వేజెస్, ప్రోగ్రామ్‌లు, మొబైల్ యాప్‌లు, ఇంటర్నెట్ అంశాలు చాలా కీలకం. బ్యాంకింగ్ రంగం కంప్యూటర్ వినియోగం, ఆవశ్యక బ్యాంకింగ్ యాప్‌లు, అప్లికేషన్స్, ఎంఎస్ ఎక్సెల్ వంటి ప్రాథమిక అంశాలపై దృష్టి పెట్టాలి.
- ఈ విభాగం కేవలం మెయిన్‌లో మాత్రమే వచ్చే అంశం కాబట్టి ప్రిలిమ్ తర్వాత కంప్యూటర్స్ నోట్స్ తిరగేస్తే సరిపోతుంది. 15 మార్కులకు 10 నిమిషాల కంటే అధికంగా సమయం కేటాయించకూడదు. మిగతా సమయంలో రీజనింగ్ అంశాలపై దృష్టి పెట్టాలి.

### ఇంగ్లిష్ లాంగ్వేజ్

- బ్యాంక్ పరీక్షల్లో ముఖ్యమైన విభాగాల్లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ కూడా ఒకటి. ఈ విభాగంపై పట్టు ఉన్నవారు బ్యాంక్ పరీక్షల్లో సునాయాసంగా మంచి స్కోర్ సాధించి ఉద్యోగం పొందుతారు.
- ఈ విభాగంలో నైపుణ్యం సాధించడానికి వ్యాకరణ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. ప్రాథమిక వ్యాకరణ అంశాలు, వాటి వినియోగం తెలుసుకుంటే వాక్యాలను సవరించడం, పదాల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోవడం తేలికవుతుంది.
- 10-15 మార్కులకు వ్యాసాలు, పద సంపద, ద్వంద్వ అర్థాలు, ఇడియమ్స్, ఫ్రేజెస్ అంశాలు ఉంటాయి. ఇతర అంశాలైన క్లోజ్ టెస్ట్, వాక్య దిద్దుబాటు, పారాజంబుల్స్, ఖాళీలను పూరించడం, వాక్య పునర్వ్యవస్థీకరణ, లోపాలను గుర్తించడం, పద మార్పిడి వంటి అంశాలు చాలా కీలకం.

**ఈ విభాగంపై పట్టు సాధించాలంటే..**

- రోజూ ఇంగ్లిష్ దినపత్రికలను చదివి, అందులోని పదజాలాన్ని సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
- రీడింగ్ కాంప్రహెన్షన్-ఫాస్ట్ రీడింగ్ అండర్‌స్టాండింగ్ పద్ధతిని అవలంబించాలి.
- టెస్ట్ పేపర్స్, గత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

5) **జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్**

- ఈ విభాగం కేవలం మెయిన్‌లో మాత్రమే వచ్చే అంశం. దీనిలో బ్యాంకింగ్ అంశాలు, ఆర్థిక, వ్యాపార, వాణిజ్య అంశాలతో పాటు కరెంట్ అఫైర్స్ కూడా ప్రిపేర్ కావాలి. బ్యాంకింగ్‌లో.. బ్యాంకుల స్థాపన, నిర్వహణ, ఎస్‌బీఐ భాగస్వామ్య బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ బ్యాంకుల జాతీయం-విలీన అంశాలు, ఆర్‌బీఐ, నాబార్డ్, ఐడీబీఐ, ఈసీజీసీ, సిడ్బీ వంటి రెగ్యులేటరీ బ్యాంకులు, సంస్థల నిర్వహణ, వాటి అధ్యయన రిపోర్టులు చాలా కీలకం. ఆర్‌బీఐ రెవెన్యూ పాలసీ, మానిటరీ పాలసీలు, ఆర్థిక మంత్రిత్వ బ్యాంక్ సిఫారసులు వంటివి బాగా చదవాలి.
- ఆర్థిక మంత్రిత్వ శాఖ అంశాలు, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు, ఆర్థిక సర్వేలు, పథకాలు, ఇన్‌కం ట్యాక్స్ యాక్ట్-1961 సవరణ, పన్నులు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికం, జాతీయాదాయం వంటివి చదవాలి.
- కరెంట్ అఫైర్స్‌లో జాతీయ-అంతర్జాతీయ అంశాలు, క్రీడాంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్తల్లోని వ్యక్తులు, ముఖ్యమైన నియామకాలు, ఇటీవలి 17వ లోక్‌సభ ఎన్నికలు, అవార్డులు, గౌరవాలు, సూచీలు, నివేదికలు, వాణిజ్య కరెంట్ అఫైర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, రక్షణ శాఖ, పుస్తకాలు-రచయితలు, ముఖ్యమైన రోజులు, సుప్రీంకోర్టు తీర్పులు చాలా కీలకం.
- ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే మాస పత్రికలు, సొంత నోట్స్, వార్తా పత్రికలను చదివితే మంచి ఫలితం ఉంటుంది.

**మధుకిరణ్**
డైరెక్టర్
ఫోకస్ అకాడమీ
హైదరాబాద్
9030496929



## ఎడ్యుకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్

మొదటి పేజీ తరువాయి

**డిప్లొమా కోర్సులు**

- డిప్లొమా ఇన్ సైకాలజీ కౌన్సెలింగ్, డిప్లొమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, డిప్లొమా ఇన్ హెచ్ ఆర్ మేనేజ్‌మెంట్, డిప్లొమా ఇన్ ఆపరేషనల్ మేనేజ్‌మెంట్, డిప్లొమా ఇన్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, డిప్లొమా ఇన్ హ్యూమన్ రైట్స్, డిప్లొమా ఇన్ కల్చర్ అండ్ హెరిటేజ్ టూరిజం, డిప్లొమా ఇన్ ఉమెన్స్ స్టడీస్, డిప్లొమా ఇన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్

**సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్**

- సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్, సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ లిటరసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్, సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎన్‌జీవోస్ మేనేజ్‌మెంట్, సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్

**ఎవరు అర్హులు ?**

- డిగ్రీ చదవడానికి ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత, పీజీ కోర్సులకు డిగ్రీ ఉత్తీర్ణత. పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు కోర్సును బట్టి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఆగస్టు 18
**వెబ్‌సైట్:** https://www.braouonline.in

## బీఎస్సీ (నర్సింగ్) ప్రవేశాలు

**దేశవ్యాప్తంగా ఉన్న ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (ఏఎఫ్ఎంఎస్) కాలేజీల్లో బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**




- **కోర్సు:** బీఎస్సీ (నర్సింగ్)
- **మొత్తం సీట్ల సంఖ్య:** 220
- **ఆర్మీ కాలేజీల వారీగా సీట్ల సంఖ్య:** పుణె-40, కోల్‌కతా-30, ముంబై-40, లక్నో-40, బెంగళూరు-40, న్యూఢిల్లీ-30
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in